క్లుప్తంగా

దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

మిర్యాలగూడ టౌన్: స్వయం ఉపాధి కోసం మైనార్టీ, ఎస్టీ, వికలాంగుల కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఈనెల 20న ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రైతు వేదికలో ఉదయం 10:30 గంటల నుంచి 2గంటల వరకు ఇంట ర్వ్యూలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికేట్లు కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యార్హత, అనుభవం కలిగిన సర్టిఫికెట్లు, రెండు పాస్ పోటో సైజ్‌తో పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారు ఒక జీరాక్స్ సెట్టును కూడా తీసుకొని రావాలన్నారు. ఈ ఇంటర్వ్యూలకు అన్ని బ్యాంకుల అధికారులు కూడా హాజరుకానున్నట్లు తెలిపారు.

కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి

మిర్యాలగూడ అర్బన్ : కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించి, ప్రభుత్వమే ప్రచారం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. శనివారం ముల్కలకాల్వ, లక్ష్మీపురం, రుద్రారం, గూడూరు గ్రామాలలో నాలుగవ రోజు పాదయాత్ర బృందం చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వెంకన్న, లింగస్వామి, అచ్చాలు, అంజయ్య, సత్తయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు నిబంధనలు పాటించాలి

దేవరకొండ : రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. శనివారం దేవరకొండలోని పలు రేషన్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న డీలర్లకు త్వరలోనే నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేటితో రేషన్ పంపిణీకి ఆఖరు తేదీ అని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని అన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

పెద్దఅడిశర్లపల్లి : ధరణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దేవరకొండ ఆర్డీఓ గోపిరాంనాయక్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ధరణి పోర్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంజనేయులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేయాలి : ఎంపీపీ

దేవరకొండ : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ దేవరకొండ మండల అభివృద్ధికి కృషి చేయాలని దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ అన్నారు.శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు ఆయా శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అమ్మటోనిగూడెం, మైనంపల్లి, బుడ్డతండాల్లో విద్యుత్ సమస్య, కట్టగొమ్ముతండాకు సంబంధించి తాగునీటి సమస్య వంటి వాటిపై సర్పంచ్‌లు మాట్లాడారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ శర్మ, తహసీల్దార్ రాజు,ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్టు అందజేత

నిడమనూరు : తిరుమలగిరి క్రికెట్ టీంకు శనివారం పటాన్‌చెర్వు సీఐ నూకల వేణు గోపాల్ రెడ్డి క్రికెట్ కిట్టును అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో టోర్నీ నిర్వహించనున్నారు. అందులో పాల్గొనే టీంకు తన వంతుగా క్రికెట్ కిట్టును అందజేశానని నూకల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. నవమి వేడుకల సందర్భంగా నిర్వహించే క్రికెట్ టోర్నీ నిర్వాహకులు గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్ నాగెండ్ల వెంకటరెడ్డి, శాగం అంజిరెడ్డి, కోటిరెడ్డి, శివారెడ్డి, బుచ్చిబాబు, రాంరెడ్డి, నేలపట్ల సైదులు అభ్యర్థన మేరకు క్రికెట్ కిట్టును టీం మెంబర్ చెన్ను ఫణీందర్‌రెడ్డికి అందజేసినట్లు ఆయన తెలిపారు.

పెన్షనర్లకు మరిన్ని సేవలు అందించాలి

దేవరకొండ : రానున్న రోజుల్లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు పెన్షనర్లకు మరిన్ని సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘాన్ని ఉత్తమ రిటైర్డ్ ఉద్యోగుల సంఘంగా ప్రకటించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నరసింహా, అంకం చంద్రమౌళి, కంచర్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాలు.. ఆధ్యాత్మిక నిలయాలు

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మాడుగులపల్లి : ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలని, నిర్మాణానికి ప్రభుత్వం అన్నివిధాలా చేయూతనిస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇసుకబావిగూడెంలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయస్వామి ఆలయంలో శనివారం ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో కలిసి హాజరై ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. అద్భుతంగా ఆలయాన్ని నిర్మించుకున్న గ్రామస్తులను సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులను అభినందించారు. అంతకుముందు ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులు భారీగా హాజరుకావడంతో ఆలయ పరిసరాలు జనంతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాడుగులపల్లి : గుత్తా సుఖేందర్‌రెడ్డి, భాస్కర్‌రావును సన్మానిస్తున్న నాయకులు



మిర్యాలగూడ : ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

పురాతన ఆలయాలకు పూర్వవైభవం

మిర్యాలగూడ : రాష్ట్రంలోని ఆలయాల పూర్వ వైభవానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజ శిఖర ప్రతిష్ఠ, శ్రీ హనుమాన్ సమేతా సీతాలక్ష్మీ కోదండరామ ఆలయ ధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు ధీరావత్ రవితేజ, నాయకులు బైరం సంపత్, ప్రభాకర్‌రావు, సుబ్బారావు, కొత్రపిడత సైదులు, గోపాల్, మట్టయ్య, సైదులు, బైరం గోపి, శ్రీనివాస్‌నాయుడు, దత్తు నాయక్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మాడుగులపల్లి : ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని మాచనపల్లి గ్రామంలో రూ.40 లక్షలు దేవాదాయశాఖ నిధులతో నిర్మించనున్న చెన్నకేశవ, రామాలయాల నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తుందన్నారు. పురాతన ఆలయాలను పునరుద్ధరించేందుకు దేవాదాయశాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళంగా ప్రకటించిన గోలి దశరథరెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మా శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ దశరథ, బీఆర్‌ఎస్ నాయకుడు పగిళ్ల సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

సజావుగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

మిర్యాలగూడ : ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. పరీక్షా కేంద్రంలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లను పోలీసు బందోబస్తుతో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణ రాష్ట్రంలో గడప గడపకూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అందుతున్నాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన దేవరకొండ, చందంపేట, నేరేడుగొమ్ము, కొండమల్లేపల్లి మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దన్నారు. త్వరలో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, జెడ్పీటీసీలు మారుపాకల అరుణసురేష్‌గౌడ్, కేతావత్ బాలూనాయక్, పీఏసీఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, ముక్కమల్ల బాలయ్య, నాయకులు చింతపల్లి సుభాష్, కేసాని లింగారెడ్డి, పస్నూరి యుగంధర్‌రెడ్డి, రాంబాబునాయక్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మైసమ్మ దేవాలయంలో పూజలు

చింతపల్లి : మండల కేంద్రంలోని శ్రీ గట్టులక్ష్మి మైసమ్మ మాత జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం వనవాస కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలకు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ్, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రవి, కొండల్‌నాయక్, నిరంజన్, పూజారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

పెద్దవూర : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆపద కాలంలో రక్తదానం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి అన్నారు. దివంగత నేత రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, పెద్దవూర సర్పంచ్ కర్నాటి విజయభాస్కర్ జయంతి సందర్భంగా కేవీబీఆర్ యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాల్లోకెల్ల రక్తదానం గొప్పదన్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర, తిరుమలగిరి ఎంపీపీలు చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, ఆంగోతు భగవాన్ నాయక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, పెద్దవూర సర్పంచ్ లింగయ్య, కౌన్సిలర్లు రామకృష్ణ, రమేష్‌జీ, మోహన్, విక్రమ్, నాయకులు వెంకటరమణ, ప్రదీప్‌రెడ్డి, రామకృష్ణానాయక్, శ్రీనివాస్, కృష్ణారావు పాల్గొన్నారు.

బాలికల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలి

హాలియా : బాలికల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి-1,2 అంగన్‌వాడీ సెంటర్, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల్లో నిర్వహించిన స్వరక్ష డే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు కౌన్సిలర్ గౌనీ సుధారాణి రాజా రమేష్ యాదవ్ సూపర్‌వైజర్ రమాదేవీ, ఉప సర్పంచ్ రామాంజిరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీ, టీచర్లు శారద, సూర్యకాంతం, విజయలక్ష్మి, మాదవి, సునిత, జ్యోతి, వెంకటేశ్వర్లు, వజ్రమ్మ, విజయ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నిడమనూరు : విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సైదా భేగం అన్నారు. మండలంలోని టీల్ ఏంజల్స్ స్కూల్‌లో శనివారం సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు పరిశుభ్రతపై, రక్తహీనతపై పోషకాహారం గురించి వివరించారు. పరీక్షల సమయంలో టెన్షన్ పడకుండా ఆహారం మంచిగా తినాలని సూచించారు. ఐసీడీఎస్ పూసర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్స్ సుగుణమ్మ, రాజేశ్వరి, రహీమా, పద్మావతి, ఝాన్సీ పాల్గొన్నారు.



పెద్దఅడిశర్లపల్లి : మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి సరళ

స్వీయ రక్షణ కల్పించుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి : బాలికలు తమను తాము స్వయం రక్షణ కల్పించుకోనేలా తయారవ్వాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి సరళ అన్నారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండలం అజ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వరక్షా దిన ప్రచారంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098ను ఉపయోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ తారకమ్మ, హెచ్‌ఎం శ్రీధర్‌రావు, విజయలక్ష్మి, రాజేశ్వరి, విజయ, అనురాధ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

దేవరకొండ : చిరుధాన్యాలు(మిల్లెట్లు) సాగు చేస్తున్న రైతులు నాణ్యమైన విత్తనాల ద్వారా అధిక దిగుబడులు సాధించాలని యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్(ఏఆర్‌డీఎస్) అధ్యక్షుడు ఖాజాకై రత్ అన్నారు. శనివారం జాతీయ వరి పరిశోధన సంస్థ హైదరాబాద్ సహకారంతో చిరుధాన్యా లు సాగు చేస్తున్న రైతులకు దేవరకొండలోని ఏఆర్‌డీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలు సద్దలు, కొర్రలు, సామలు, జొన్నలు వంటి చిరుధాన్యాలపై మొగ్గు చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చిరుధాన్యాలు సాగు చేసే రైతులు వ్యవసాయంలో మెళకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. అనంతరం పలువురు రైతులకు కల్లం పడాలు, మందులు పిచికారీ చేసేందుకు ఈ కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్ సభ్యులు పాల్గొన్నారు.



రైతులకు పంపులు అందజేస్తున్న ఖాజాకైరత్, తదితరులు

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

డిండి : మండల పరిధిలోని తవక్లాపూర్ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మంజూరైన రూ.20 లక్షలు ఖర్చు చేసి నిర్మించే సీసీరోడ్డు నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ వంకేశ్వరం అలివేలు వెంకటయ్య, మాజీ సర్పంచ్ అలివేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేయించిన దేవరొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి, బాబురావు, వెంకటేష్, జైపాల్, రమేష్, నగేష్, రవీందర్, జనార్దన్, రజినీకాంత్ , నయిమ్‌పాషా పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

నాగార్జునసాగర్ : హిల్‌కాలనీలో నాగార్జునసాగర్ జలాశయతీరంలోగల రమాసహితసత్యనారాయణస్వామి ఆలయం ఆవరణలో అదనంగా శివమహాదేవ పరివార దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజులుగా ఆలయంలో ప్రత్యేకపూజలు, హోమాలతో పంచగవ్యాభివాసంలతో ప్రధా న అర్చకులు రాకేశ్ శర్మ ఆధ్వర్యంలో రాధాకృష్ణమాచార్యులు, రాధయ్యయ్యచార్యులు, రామాం జనేయశర్మ, వెంకటశర్మల సహకారంతో దేవతామూర్తుల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

డిండి : రాష్ట్రంలో ఆరుగాలం కష్టించి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నేనావత్ బాలూనాయక్ ఆరోపించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని గోనబోయనపల్ల, దేవత్‌పల్లితండాల్లో నిర్వహించిన 'హాథ్ సే హాథ్ జోడో' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంట గ్యాస్ కేవలం రూ. 500లు, ఏకకాలంలో రూ. 2లక్షల వరకు రుణమాఫీ, రూ. 5లక్షలు ఖర్చు చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, క్యాలెండర్ వారిగా ఉద్యోగాల భర్తీ చేస్తామని ఇప్పటి వరకే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు నల్వెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీను, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు లక్పతినాయక్, జర్పుల లక్ష్మీ తిర్పతి, వీరకారి రాంకిరణ్, రేఖ్యానాయక్,తేజు, దామోదర్ రెడ్డి, సిరాజ్‌ఖాన్, హరికృష్ణ, పాల్గొన్నారు.

కుల గణన చేపట్టాలని ఆందోళనలు

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు రిజర్వేషన్ల పెంపు, కుల గణన సాధన కోసం ఈ నెల 28, 29వ తేదీల్లో దేశ వ్యాప్తంగా నిర్వహించే ధర్నాలు, దీక్షలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ ఘాల ఆధ్వర్యంలో ఈనెల ఈనెల 28న ఢిల్లీలో, 29న అన్ని మండల కేంద్రాల్లో దీక్షలు, ధర్నాలను చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మహేష్ గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని నెల్లికల్లు గ్రామశివారులోని సూర్యదేవాలయంలో శుక్రవారం రాత్రి సమయంలో పెద్దబండరాయిని తీసి బండరాయి కింది తవ్వకాలు జరిపారు. తవ్వకాల అనంతరం మరలా యథావిధిగా దరాయిని అమర్చడానికి దుండగులు ప్రయత్నాలు జరపగా వాళ్లు సహాయంగా తెచ్చుకున్న కర్రలు విరిగిపోవడంతో బండను అక్కడే వదిలివేసి వెళ్లిపోయారు. ఈ బండను లేపడానికి కనీసం పదిమంది అయినా అవసరమని ఉన్న ఆ గ్రామానికి చెందిన రిటైరడ్ టీచర్ కేశవరెడ్డి పేర్కొంటున్నారు. శనివారం ఉదయం గమనించిన జటావత్ మోతీలాల్ కేశవరెడ్డికి సమాచారం అందించడంతో కేవశరెడ్డి, గ్రామస్తులు తరలివచ్చి చూడగా గుడిలో తవ్వకాలు జరిగినట్లుగా గుర్తించారు. తవ్వకాలు జరిపిన బండ చుట్టూ నిమ్మకాయలు, కుంకుమ, పసుపు, ఒక్కలు, తమలపాకులు ఉన్నట్లు కేశవరెడ్డి తెలిపారు. గత పన్నెండు సంవత్సరాల క్రితం కూడా ఈ దేవాలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరగాయని, అప్పట్లో పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసినట్లు కేశవరెడ్డి తెలిపారు.



గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ప్రదేశం

నేషనల్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థులు ఎంపిక

మిర్యాలగూడ టౌన్ : నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు పట్టణంలోని బకల్‌వాడీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండా వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు పాఠశాలకు చెందిన సొనగంటి స్వాతిక, మాద్గుల శ్రీనిధి, బొడ్డుపల్లి గీతిక, ఎస్‌కె ముస్తకీం, కొప్పోజు సిద్ధార్థ, ఎండీ సాహిల్ అలీలు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి పరీక్ష ప్యాడ్లు బహూకరించారు. అభినందించిన వారిలో పద్మజ, సరోజ, మధుసూధన్, ఉమాశంకర్, ఎడుకొండలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



వేములపల్లి : విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేములపల్లి : మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్‌కు పునాదులు అని, పాఠశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాల వల్ల వారిలో ఆయా రంగాల్లో ఆసక్తి ఏర్పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ప్రకాశం, పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని రెడ్డీ కాలనీలో గల డౌహిల్ హైస్కూల్లో శనివారం స్వపరిపాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రభుత్వ అధికారులుగా, రాజకీయనాయకులుగా వ్యవహరించారు. విద్యార్థుల ప్రత్యేక అలంకరణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పి.సాయి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకాంత్ తదితరులున్నారు.

ఆలిండియా సైనిక్ స్కూల్‌కు ఎంపిక



సూరజ్ అనురూప్

దేవరకొండ : దేవరకొండ పట్టణానికి చెందిన చేకూరి సూరజ్ అనురూప్ శుక్రవారం రాత్రి వెలువడిన ఫలితాల్లో ఆదాని ఆలిండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికయ్యాడు. సందర్భంగా పలువురు అతడిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న సభ్యులు

నిడమనూరు : మండలంలోని మారుపాకకుచెందిన ఈగల శివ అనారోగ్యంతో గత నెల మృతి చెందారు. దీంతో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో అదే గ్రామానికి చెందిన మారుపాక యువసేన సభ్యులు వాట్సాప్ గ్రూప్ ద్వారా 139 మంది దాతల నుంచి రూ.79 వేలు సేకరించారు. ఆ నగదును ఈగల శివ కూతురు దక్షిత పేరున పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేశారు. సంబంధిత పత్రాలను శనివారం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చిత్రం ప్రసాద్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా మారుపాక యువసేన సభ్యుడు పోలెబోయిన రవి మాట్లాడారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు నందికొండ మధు, లింగస్వామి, సంపత్, శివ, చింటు, సోమయ్య, వెంకన్న, కోటి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఎంపీపీ చేయూత

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబం కండెల్ సుంకయ్య, నాగమ్మ వృద్ధ దంపతులకు కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి తన సొంత డబ్బులతో హైదరాబాద్ రోడ్డులోని ఎస్‌వీ కాంప్లెక్స్ వెనుక రూ.4లక్షలతో ఇల్లు నిర్మించి ఇచ్చారు. శనివారం నూతన ఇంటి గృహ ప్రవేశంలో ఎంపీపీ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్‌రెడ్డి, అందుగుల ముత్యాలు, బక్కులు, సుధాకర్ పాల్గొన్నారు.



ఎంపీపీని సన్మానిస్తున్న కుటుంబ సభ్యులు

సంక్షిప్త సమాచారం

పుస్తకాలు బహూకరణ

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ ఆధ్వర్యంలో 1300 పుస్తకాలు, రెండు బీరువాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్‌రావు, పుస్తక మిత్ర కోఆర్డినేటర్ ప్రసాద్, సుదర్శన్, సోమ జగన్, గోపాల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, మూనా, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

దేవాలయ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా

కొండమల్లేపల్లి : గర్భగుడిలోని శివలింగంపై పూజారి విడిచిన బట్టలు వేసి దృశ్యాలు వైరల్ కావడంతో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీ శ్వరస్వామి దేవాలయ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు నాయిని మాధవరెడ్డి ప్రకటించారు. శనివారం సమావేశమైన ఆలయ కమిటీ సభ్యులు ఈ మేరకు ప్రకటన చేశారు. ఇకపై దేవాలయ కమిటీలో సాధారణ సభ్యుడిగా కొనసాగనున్నట్లు తెలిపారు. కాగా ఈ ఘటనపై పూజారి విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బూడిద వెంకటయ్యయాదవ్, కోట్ల జగదీశ్, బుచ్చిరెడ్డి, గంట శ్రీనివాస్, కుంభం గిరి, బోడ అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మిర్యాలగూడ టౌన్ : వెస్టేజ్ కంపెనీ అధినేత శ్రీ గౌతమ్ బాలి పుట్టిన రోజు సందర్భంగా శనివారం అందించిన పట్టణంలోని పేద సిక్కులకు ఫెయిత్ బంజార ఆనాథ ఆశ్రమం నిర్వాహకులు, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రమాబాయి, శ్రీనివాస్, సైదులు, సుబ్బయ్యశెట్టి, సిద్ధార్థసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

మిర్యాలగూడ టౌన్ : విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని స్థానిక కౌన్సిల్ చిలుకూరి రమాదేవి అన్నారు. శనివారం విద్యాశాఖ ఆదేశాల మేరకు పట్టణంలోని హనుమాపేట మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీలక్ష్మి, ప్రియాంక, శైలజ, ఫాతిమా, హరీశ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ కమిటీ ఎన్నిక

పెద్దవూర : టీఆర్‌ఎస్ పార్టీ ముస్లిం, మైనార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ కమిటీని శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజవర్గ అధ్యక్షుడిగా షేక్ అబ్బాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాషీం, ఉపాధ్యక్షులుగా షేక్ సలీం, అజ్గర్, అన్వర్, జనరల్ సెక్రేటర్‌గా దస్తగిరి, సంయుక్త కార్యదర్శులుగా సయ్యద్‌బాబా, జహంగీర్, కోశాధికారిగా సుభానీ, ప్రచార కార్యదర్శులుగా లబ్దుల్, నవాబ్‌ఆలీ, గౌరవ సలహాదారులుగా బషీర్, సోషల్ మీడియా కన్వీర్‌గా లబ్దుల్‌బాన్ సొహైల్, యూసూప్ లతో పాటు అన్ని మండలాల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

కరపత్రం ఆవిష్కరణ

పెద్దవూర : మండల కేంద్రంలో ఈనెల 30న నిర్వహించనున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ బీసీ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సమ్మేళనం కరపత్రాలను శనివారం ఆయన ఆ సంఘం నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొడ్డు వెంకట్, మొర మధు, రమేష్, చిరంజీవి, పాల్గొన్నారు.